క్లుప్తంగా

చెక్కు అందజేత

చిన్నగూడూరు: మండలంలోని గుండంరాజీపల్లి గ్రామానికి చెందిన మహంకాళి భాషాకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.50వేల చెక్కును ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూల సునీతమురళీధర్‌రెడ్డి, గుండంరాజ్‌పల్లి సర్పంచ్ సలీమా, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

'లైవ్' ఇన్‌చార్జ్‌గా పార్వతి



మరిపెడ రూరల్: లంబాడీల ఐక్య వేదిక (లైవ్) డోర్నకల్ నియోజకవర్గ మహిళా విభాగం ఇన్‌చార్జ్‌గా, మరిపెడ మండలం వెంకట్‌తండా గ్రామ పంచాయతీకి చెందిన గుగులోతు పార్వతి నియామకం అయినట్లు లైవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త గుగులోతు రమేష్‌నాయక్ శుక్రవారం తెలిపారు.

ఫొటోగ్రఫీలో అవార్డు ప్రదానం



మహబూబాబాద్ రూరల్: అరకు, ఒడిషా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లాలోని పలు మారుమూల గ్రామాల్లో బొండస్ నాగరికత, వారి జీవన విధానంపై మూడు రోజులపాటు హుస్సేన్‌ఖాన్ 5వ జాతీయస్థాయి ఫొటోగ్రఫీ వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ డప్పు ఉపేందర్‌యాని తీసిన ఫొటోకు ద్వితీయ అవార్డు దక్కించుకుంది.

ఘనంగా గోదారంగనాథుల కల్యాణం



మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి శ్రీజగన్నాథ వేంకటేశ్వరస్వామి వారి దేవాయంలో శుక్రవారం గోదారంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, నూకల రామకృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి



మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న లంబాడీ స్టూడెంట్స్ ఆర్గనేషన్ (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగిలాల్‌నాయక్, పార్లమెంట్ ఇన్‌చార్జ్ వినోద్‌నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు హాజరై మాట్లాడారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం సబబుకాదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శివవర్మనాయక్, నాయకులు రాంబాబు, సురేష్, సునీల్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలని ఎమ్మెల్యే సతీమణి, మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఆమె హాజరై గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుగులోత్ బాలునాయక్, అనురాధ, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రవీంద్రగుప్త, మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కోశాధికారి సదానందం, ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా భుక్యా శోభన్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య, మాలోతు మంగ్యానాయక్, పొన్నం కవిత, శైలజ, మణెమ్మ, ఇందిరా, రాజేశ్వరి, కొమురమ్మ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మండలంలోని రాంపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శివాలయ ఆలయ ప్రాంగణంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా విజేతలకు సర్పంచ్ రామసహాయం లావణ్యనర్సింహారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ వీరగాని హేమలతరామన్న , గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

గార్ల: గార్లలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బహుమతులు అందజేశారు.



మహబూబాబాద్ అర్బన్: బహుమతులు అందజేస్తున్న సీతామహాలక్ష్మి



కురవి: తాట్యతండాలో ముగ్గులు వేస్తున్న యువతులు



గార్ల: బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ



తొర్రూరు: విజేతలకు బహుమతులు అందిస్తున్న రాంచందర్‌రావు



కేసముద్రం: ఇనుగుర్తిలో..



మరిపెడ రూరల్: రాంపురంలో బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచ్

కురవి: మండలంలోని కొత్తూరు(జీ) శివారు తాట్యతండా జీపీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాలో శుక్రవారం సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.

తొర్రూరు: సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లె రజిత ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, పాకనాటి దామోదర్‌రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని వీధి వ్యాపారులు గోపాల్, ఉపేందర్ డిమాండ్ చేశారు. కురవి రోడ్డులోని వీధి వ్యాపారుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కురవి రోడ్డులో రోడ్డు విస్తరణలో గుమ్టీలు తొలగించారన్నారు. వాటిపై ఆధారపడే చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి, కౌన్సిలర్ నీరజరెడ్డి ధర్మన్న, వ్యాపారులు జగన్, విజయ్ పాల్గొన్నారు.

కుంకుమార్చనలు

గార్ల: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని గార్ల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదాదేవి అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరించి సహస్ర కుంకుమార్చన కార్యక్రమంను వేదమంత్రోత్సవాల నడుమ ఘనంగా నిర్వహించారు.

మహాఅన్నదానం

మరిపెడ రూరల్: ఎల్లంపేట గ్రామంలోని రామాలంయలో శ్రీ గోదారంగనాథుల స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా దామిడి సీతారాంరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి గార్ల జ్ఞాపకార్థంగా వారి మనుమడు దామిడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం భక్తులకు మహాఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాయకుడు డీఎస్ రవిచంద్ర అన్నదానం ప్రారంభించారు. సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ రఘురాములు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటు అభినందనీయం



కురవి: విగ్రహం ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పీ చైర్‌పర్సన్



మహబూబాబాద్: చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి

కురవి: తేజావత్ సక్రాంనాయక్ ఎంతో సేవాభావం కలిగిన వ్యక్తి అని, సేవాతత్పరుడు అని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కొనియాడారు. శుక్రవారం సీరోలు మండలం రేకులతండా జీపీలో తేజావత్ సక్రాంనాయక్ కాంస్య విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. సక్రాంనాయక్ కుమారులు తేజావత్ కృష్ణానాయక్, రాంబాబు నాయక్, సరోజ, శారద, పద్మ సంతానమని తెలిపారు. ఆయన జ్ఞాపకార్థ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి, బయ్యారం పీఏసీఎస్ చైర్మన్ మూలమధూకర్‌రెడ్డి, నాయకులు శ్రీరాం నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌నాయక్, భానుజగదీష్, సర్పంచ్‌లు రంగమ్మ, కవిత, రాజునాయక్, శ్రీను, ఎంపీటీసీ బోజ్యానాయక్ పాల్గొన్నారు.

మహబూబాబాద్: ఇటీవల గ్రానైట్ లారీ ప్రమాద ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని చిన్నగూడూర్ మండలంలోని మంగోలిగూడెంతండాకు చెందిన పలువురు గ్రానైట్ లారీ ప్రమద ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు మంత్రి చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 20,000, మృతి చెందిన వారి కుటుంబాలకు రూ 25,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేశామని జరిగిందన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అంకిత్, డీటీడీఓ ఎర్రయ్య, ఏటీడబ్ల్యూఓ సత్యవతి, జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు

మరిపెడ: మరిపెడ, డోర్నకల్ ఒక్కో మున్సిపాలిటీలకు రూ. 25కోట్ల చొప్పున నిధులు కేటాయిస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఈమేరకు మరిపెడలో శుక్రవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు సుజాత వెంకన్న, పరశురాములు పాల్గొన్నారు.

సీఎం చేయూత

డోర్నకల్: జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ నిధులు కేటాయించి చేయూతనందించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. శుక్రవారం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విద్యాసాగర్, వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్లు సురేందర్‌జైన్, జనార్దన్ పాల్గొన్నారు.



మరిపెడ: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

క్రీడా పోటీలు ప్రారంభం

డోర్నకల్: క్రీడా పోటీల నిర్వహణతో సంక్రాంతి పండుగకు నిండుదనం వస్తుందని గొల్లచర్ల సర్పంచ్ చేరెడ్డి సమ్మిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను శుక్రవారం సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, చేరెడ్డి బిక్షంరెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కల్లెపు సతీష్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, టోర్నమెంట్ నిర్వాహకులు మధు, లోకేష్, కరుణాకర్, సురేష్, సాగర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్..

దంతాలపల్లి: మండలం బీరిసెట్టిగూడెంలో గ్రామయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. మెదటి బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ.5,116 ఇవ్వనునట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు జానిపాషా, హరీశ్, రాజు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

వెకిలిమాటలు మానుకోవాలి

దంతాలపల్లి: బ్రాహ్మణ సంఘాలు వెకిలిమాటలు మానుకోవాలని (కేజీకేఎస్) కల్లుగీత కార్మిక సంఘం మండల సభ్యులు అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. స్వచ్ఛమైన ప్రకృతి పానియానికి వేదామృతం పేరు పెడితే బ్రాహ్మణులకు వచ్చిన నష్టం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకటనారాయణ, సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాములు, లింగయ్య, పాల్గొన్నారు.

చీరల పంపిణీ

కేసముద్రం: మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఎక్లిసీయా ఫుల్ గాస్పల్ చర్చిలో శుక్రవారం పీడీఎస్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు బనిషెట్టి విజయ, వెంకటేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేశారు.

రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్ పార్టీకే సాధ్యం

గార్ల/బయ్యారం: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. శుక్రవారం గార్లలోని వర్తకసంఘం భవనంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు మండలంలోని అన్ని పంచాయతీల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు. సమావేశంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కార్యదర్శి రాధాకృష్ణ, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, ధరావత్ సక్రు, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, కోఆప్షన్ ఖదీర్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

గార్ల: అన్నిదానాల కంటే రక్తదానం మహాదానం అని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. శుక్రవారం గార్లలో రెడ్‌స్టార్ బ్లడ్ డోనార్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామమైన పినిరెడ్డిగూడెంలో ఏర్పడిన రెడ్‌స్టార్ బ్లడ్ డోనార్స్ క్లబ్ రాష్ట్ర వ్యాప్తంగా రక్తం అందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తుండటం అభినందనీయం అన్నారు. అనంతరం బ్లడ్ డోనార్స్ క్లబ్ 3 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లోగోను ఆమె ఆవిష్కరించి కేక్ కట్ చేసి రక్తదానం చేస్తున్న దాతలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, ఉపసర్పంచ్ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గార్ల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ

ముదిరాజ్ మహాసభను బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బండా ప్రకాష్

నెహ్రూసెంటర్: తెలంగాణ ముదిరాజ్ మహాసభను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. మహబూబాబాద్ నడిగడ్డ ముదిరాజ్ భవనంలో శుక్రవారం సంఘం జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండా ప్రకాష్ మాట్లాడుతూ.. ఈఏడాది రూ.2వేల కోట్ల నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని, నిధులు ప్రతి ముదిరాజ్ మత్స్యకారుడికి లబ్ధి జరిగేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె బోయిన అశోక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, దుర్గేష్, వెంకన్న, గుండా వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు 'కంటివెలుగు'

మహబూబాబాద్: ఈనెల 18న నిర్వహించే కంటివెలుగు రెండో విడత కార్యక్రమం విజయవంతం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో డీఈ సీహెచ్ ఉపేందర్, మేనేజర్ శ్రీదర్, కౌన్సిలర్ వేణుమాదవ్ పాల్గొన్నారు.

పెద్దవంగర: అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జ్యోతిర్మయి, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీధర్, వైద్యాధికారి మీరాజ్, ఎంపీటీసీ శ్రీనివాస్, ఎంపీఓ సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

కురవి: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతి, ఎంపీఓ రఘుపతిరెడ్డి, వైద్యాధికారులు విరాజిత, మౌనిక, స్రవంతి ఎంపీటీసీ చిన్నంభాస్కర్, సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంపై శుక్రవారం మండలస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, తహసీల్దార్ ఫరీద్, ఎంపీడీఓ రోజారాణి, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, ఎస్సై తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగర: సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజేశ్వరి



మహబూబాబాద్: మాట్లాడుతున్న మున్సిపల్‌వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్

గంగారం: ఈనెల 18న ప్రభుత్వం ప్రవేశపెట్టే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని ఎంపీపీ సువర్ణపాక సరోజన, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గంగారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రత్యూషలు అన్నారు. గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కరపత్రాలను ఆవిష్కరించారు.

గార్ల: కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములై విజయవంతం చేయాలని ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్ కోరారు. ఎంపీపీ శివాజీచౌహన్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ భూక్య మౌనిక అన్నారు. కంటి వెలుగు ప్రారంభంపై సన్నాహక సమావేశం ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ రమాదేవి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ హరిప్రసాద్, సీడీపీఓ డెబోరా, కంబాలపల్లి, మల్యాల పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

తొర్రూరు: 'కంటి వెలుగు' విజయవంతానికి సర్వం సిద్ధం చేయాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. డివిజన్ కేంద్రంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సింగారపు కుమార్, డీఎల్‌పీఓ షర్ఫొద్దీన్, ఎంపీఓ గౌస్, వైద్యాధికారి మీరాజ్, ఏపీఓ పార్థసారథి పాల్గొన్నారు.

మరిపెడ: రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాలులో శుక్రవారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా కంటివెలుగు ప్రారంభం అవుతుందన్నారు. సమావేశంలో వైద్యాధికారి రవికుమార్, ఎంపీడీఓ దన్‌సింగ్, అధికారులు, సర్పంచ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

దంతాలపల్లి: కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దంతాలపల్లి ఎంపీపీ ఓలాద్రి ఉమామల్లారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోవిందరావు, వైద్యుడు విజయరెడ్డి, ఎంపీఓ అప్సర్‌పాషా పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తొర్రూరు: సమ్మేళనంలో పాల్గొన్న 2002-03 బ్యాచ్ విద్యార్థులు

తొర్రూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పాఠాలు బోధించిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమిరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, లచ్చిరెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని గంధంపల్లి-కొత్తపేట ఉన్నత పాఠశాలలో 23 సంవత్సరాల క్రితం పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. పూర్వ విద్యార్థులు బాబురావు, రవి, మోహన్, తరుణ్, జయరాజ్, రాంబాబు, సౌజన్య, కల్పన, నాగేంద్ర, సుజాత తదితరులు పాల్గొన్నారు.



బయ్యారం: గురువులతో పూర్వ విద్యార్థులు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

కేసముద్రం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కించపరిచే విధంగా మండలంలోని ధన్నసరికి చెందిన ఓ వ్యక్తి వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశారని, అతనిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ పోలేపాక నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, అరుణ్‌కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

పరామర్శ

కురవి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవినాయక్ దంపతులను శుక్రవారం నేరడ శివారు ఎల్కచెట్టుతండా జీపీ పరిధిలోని మేగ్యతండాలో జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి పరామర్శించారు. సర్పంచ్‌లు శ్రీను, జీవన్, హరిప్రసాద్, ఎంపీటీసీలు నరేష్, వెంకన్న ఉన్నారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు కిషన్ నాయక్, దేవానాయక్, వినోద్ నాయక్ పరామర్శించారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



మహబూబాబాద్: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, కళాశాలలో పని చేసే నాన్ టీచింగ్ ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సూర్యం డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సూర్యం మాట్లాడుతూ.. నాన్ టీచింగ్ స్టాఫ్, సిబ్బంది వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 30న నిర్వహించే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో రవి, సరిత, నాగమ్మ, పుల్లమ్మ, , లక్ష్మీకాంత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.